# పత్రికా ప్రకటన

తేది: 29 .08.2017

## బ్యాంకింగ్ నేరాలపై కట్టడిపై అవగాహన సదస్సు

ఈ మధ్య కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జరుగుతున్న వివిధ తరహా సైబర్ మరియు బ్యాంకింగ్ నేరాలు వాటి నియంత్రణపై నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకర్లతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ది.29.8.17న గాంధీనగర్ అలపాటి రామారావు కళ్యాణ మండపం నందు నిర్వహించిన నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమానికి హాజరైన విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ కాంతిరాణటాటా ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరాజ భూపాల్ ఐపిఎస్‌లు సైబర్, బ్యాకింగ్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, వాటిని కట్టడి చేయడానికి బ్యాంకర్ల పాత్రపై చర్చించి అవగాహన కలిగించడం జరిగింది.

ప్రస్తుతం వివిధ తరహాల్లో జరుగుతున్న బ్యాంకింక్ నేరాలు, నేరాలు జరుగకుండా బ్యాంక్‌లు తీసుకుంటున్న చర్యలు మరియు బ్యాంక్‌ల పాత్ర ఎంతవరకు ఉంది అనే అంశాల గురించి చర్చించడం జరిగింది. అలాగే ఓ.టి.పి.లపై ఎంతమంది ఖాతాదారులకు అవగాహన ఉంటుంది, ఇంటర్నెట్‌లో వస్తున్న వివిధ పిషింగ్ లింక్‌లు, వీటిపై ఖాతాదారులకు ఉన్న అవగాహనపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఏ.టి.ఎం. కేంద్రాల్లో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ఏ.టి.ఎం.ల వద్ద భద్రత కోసం ప్రైవేట్ సెక్యూరిటీ ఏర్పాట్లు, సీసీ కెమేరాల పర్యవేక్షణ మరియు పనితీరుపై చర్చించడం జరిగింది.

అలాగే నేరాల నియంత్రణకు బ్యాంక్‌లలో నోడల్ అధికారుల పాత్ర, కమిటీల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాల అవశ్యకతతో పాటు బ్యాంకర్లకు సంబంధించి ఏవైనా శిక్షణా సంస్థలు ఉన్నాయా అనే అంశాల గురించి చర్చించడం జరిగింది. బ్యాంక్‌లకు సంబంధించి పాన్‌కార్డు, ఆధార్ కార్డుల అనుసంధానం, ప్రభుత్వ మరియు విదేశీ బ్యాంకింగ్ లావాదేవీలు ఏ విధంగా జరుగుతున్నాయి, తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలు తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది.

అవగాహనా కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంక్‌ల ఏజిఎం లు, డిజిఎం లు మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థల యాజమాన్యాలు, నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --